సాక్షి గుంటూరు

ఆదివారం । 2 । ఏప్రిల్ । 2023



సుప్రీం జడ్జికి విజయేంద్ర సరస్వతి ఆశీస్సులు

తెనాలిరూరల్: సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ పి.రామ సుబ్రహ్మణ్యం దంపతులు పెదరావూరులో కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి ఆశీస్సులు పొందారు.



కొండపల్లి పీహెచ్‌సీకి జాతీయ గుర్తింపు

కొండపల్లి(ఇ.బ్రహీంపట్నం): కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జాతీయ స్థాయి గుర్తింపు లభించినట్లు పీహెచ్‌సీ డాక్టర్ ఆర్.పద్మావతి శనివారం తెలిపారు.

కరోనా జీరో



గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా శనివారం కరోనా పాజిటివ్ కేసు ఒక్కటి కూడా నమోదు లేదు. జిల్లాలో ఎక్కడా కరోనా మరణాలు సంభవించలేదు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (ఆది)	సహర్ (సోమ)
గుంటూరు	6:26	4:45
నరసరావుపేట	6:28	4:43
బాపట్ల	6:26	4:45

న్యూస్‌రీల్

కారెంపూడిలో వర్షం



కారెంపూడి: మండలంలో శనివారం మధ్యాహ్నం గంట పాటు ఈదురు గాలులతో కూడా భారీ వర్షం పడింది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండు గంటల వరకు వర్షం కురిసింది. దీంతో కల్లాలలో మిర్చి ఎండ బెట్టిన రైతులు వాటిపై పట్టాలు కప్పేందుకు ఉరుకులు పరుగులు పెట్టారు. గంట తర్వాత ఎండ బాగా కాయడంతో పట్టాలు తొలగించి కాయలు ఆర బెట్టారు. ఇదిలా ఉంటే శుక్రవారం కూడా మధ్యాహ్నం వర్షం పడింది. దీంతో వివిధ పనులు చేస్తున్న కూలీలు ఇంటి బాట పట్టారు. మిర్చి కోతల పనులకు విఘాతం కలిగింది. బాగా ఎండ కాయడం, అకస్మాత్తుగా వాతావరణం చల్లబడి వర్షాలు పడడం లాంటి విచిత్ర వాతావరణం ఈ ప్రాంతంలో కనిపించింది.

సాంకేతిక సమస్యతో నిలిచిన తిరుపతి రైలు



శావల్యాపురం: పల్నాడు జిల్లా శావల్యాపురం కొంకెరు వాగు వంతెన సమీపాన గుంటూరు నుంచి తిరుపతి వెళ్లే రైలు (17261) శనివారం సాయంత్రం 45 నిమిషాలపాటు నిలిచిపోయింది. అందిన సమాచారం మేరకు సాంకేతిక సమస్య కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో రైలు నిలిచిపోయింది. రైల్వే ఇంజినీర్లు సమస్యను సరిదిద్దడంతో రైలు బయలుదేరింది.

నేడు యడ్లపాడుకు సినీ ప్రముఖుల రాక



మాట్లాడుతున్న ఎం.సురేష్‌బాబు

యడ్లపాడు: పల్నాడు జిల్లా మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామానికి కేరళ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మళయాళ సినీ దర్శకుడు షాజీనీల కంఠన్ తరుణ్, తెలుగు చలన చిత్ర దర్శకుడు సి.ఉమామహేశ్వరరావు ఆదివారం విచ్చేయనున్నారు. తెలుగు నాటకరంగం స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు వీరు వస్తున్నట్లు పుచ్చలపల్లి సుందరయ్య నాటకోత్సవాల కమిటీ సభ్యుడు ముత్తవరపు సురేష్‌బాబు తెలిపారు. ఈ అధ్యయనంలో భూత, వర్తమాన కాలల్లో రంగస్థల నిర్వహణ, కాలక్రమేణ వచ్చిన మార్పులు, సుందరయ్య పేరిట పరిషత్ పోటీల నిర్వహణ తీరుతెన్నులు, కళారంగాలు, కళాభిమానుల మనోభావాలు, నాటక రంగంపై నాటి–నేటి ఆదరణ, రంగస్థలంపై సమాజ ప్రభావం తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో విశ్లేషించి ఇక్కడ కొనసాగుతున్న అంశాలను సేకరించనున్నట్లు తెలిపారు. ఆయా విధానాలను తమ రాష్ట్రంలోని నాటక రంగంలో ప్రవేశపెట్టేందుకు అనుకూలత కలిగిన అంశాలను గుర్తించేందుకు వస్తున్నట్లు తెలిపారు.

నిమ్మకాయల ధరలు



తెనాలిటౌన్: తెనాలి మార్కెట్ యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ఠ ధర రూ.4,000, గరిష్ఠ ధర రూ.6,600, మోడల్ ధర రూ.5,200 వరకు పలికింది.

అరుణోదయం!

- చిన్నతరహా వ్యాపారాలతో ప్రగతి పథాన డ్వాక్రా గ్రూపులు
- ఈ ఏడాది లక్ష్యానికి మించి రుణాలు
- గుంటూరులో రూ. 533 కోట్లకు గాను రూ.843 కోట్ల రుణాలు
- పల్నాడులో రూ. 816కోట్లకు గాను రూ. 1182 కోట్లు
- బాపట్లలో రూ.816 కోట్లకు గాను రూ. 1227 కోట్లు
- నగటున 150.21 శాతం లింకేజీ రుణాలు
- ఉమ్మడి జిల్లాలో 54,987 గ్రూపులకు రూ. 3,253 కోట్లు పంపిణీ



గుంటూరు జిల్లా తాడికొండలోని తన ఫర్నీచర్ షాప్‌లో సుజాత

సాక్షి ప్రతినిధి, గుంటూరు: ఉమ్మడి గుంటూరు జిల్లాలో డీఆర్‌డీఏ–వైఎస్సార్ క్రాంతిపథం కింద మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలను పెద్దఎత్తున అందజేశారు. ఈ ఏడాది లక్ష్యానికి మించి రుణాలు అందించారు. మూడు జిల్లాలకు గలిపి 59,668 గ్రూపులకు రూ.2,166 కోట్లు అందజేయడం లక్ష్యం కాగా 54,987 గ్రూపులకు రూ.3,254 కోట్ల వరకు రుణాలను 2022–23 ఆర్థిక సంవత్సరానికి అందజేశారు. రుణలక్ష్యం 150.21శాతంగా ఉంది. గుంటూరు జిల్లాలో 14,528 గ్రూపులకు రూ.533.56 కోట్లు రుణ లక్ష్యం కాగా 14,226 గ్రూపులకు రూ.843.54 కోట్లు అందజేశారు. అంటే 97.92 శాతం గ్రూపులకు 158.1 శాతం రుణాలను అందచేశారు. అదే పల్నాడు జిల్లాకు వస్తే 23,517 గ్రూపులకు రూ. 816.03 కోట్ల లక్ష్యం కాగా 19,506 గ్రూపులకు రూ.1,182.40 కోట్ల బ్యాంకు లింకేజీ రుణం అందింది. అంటే లక్ష్యంలో 82.94 శాతం గ్రూపులకు 144.9 శాతం రుణాలు అందాయి. బాపట్ల జిల్లాలో 21,623 గ్రూపులకు రూ.816.59 కోట్లు లక్ష్యం కాగా 21,255 గ్రూపులకు రూ.1,227.97 కోట్లు అంటే 98.3 శాతం గ్రూపులకు 150.38 శాతం రుణాలు అందించినట్లు అయ్యింది.

- గుంటూరు జిల్లాలో లక్ష్యాన్ని మించి ఎక్కువ గ్రూపులకు రుణాలు ఇచ్చిన మండలాలు దుగ్గిరాల, గుంటూరు, మంగళగిరి, పొన్నూరు, ప్రత్తిపాడు, తెనాలి, తాడేపల్లి, వట్టిచెరుకూరు ఉన్నాయి.
- పల్నాడు జిల్లాలో అమరావతి, ముప్పాళ్ల, పెదకూరపాడు, రాజుపాలెం, రెంటచింతల, సత్తెనపల్లి మండలాలు ఉన్నాయి.
- బాపట్ల జిల్లాలో అమృతలూరు, బాపట్ల, భట్టిప్రోలు, చెరుకుపల్లె, కారంచేడు, కర్లపాలెం, కొల్లూరు, పర్చూరు, సంతమాగులూరు, చుండూరు, వేమూరు, యద్దనపూడి మండలాలు ఉన్నాయి.



ఈమె పేరు భట్టిప్రోలు సువర్చల.. తాడికొండ గ్రామం వీరిది. ఈ కుటుంబానికి మట్టి బొమ్మల తయారీలో మంచి నైపుణ్యం ఉంది. దాన్ని వ్యాపారంగా చేసుకునేందుకు ఆర్థిక స్థితి సహకరించదు. భువనేశ్వరి స్వయం సహాయక గ్రూపులో సభ్యురాలిగా ఉండటంతో బ్యాంకు లింకేజీ ద్వారా రుణం రావడంతో పెద్ద ఎత్తున మట్టి బొమ్మలు తయారు చేస్తున్నారు. వచ్చే వినాయకచవితి కోసం వినాయకుని మట్టిబొమ్మలు ఇప్పటి నుంచి తయారు చేస్తున్నారు. వీటిని హోల్‌సేల్‌గాను, రిటైల్‌గాను అమ్మకాలు చేపట్టారు. దీంతో వీరికి తమ జీవితాలను మార్చుకోగలమన్న నమ్మకం కలిగింది. ఈ భరోసా కల్పించింది ఖచ్చితంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డేనని ఈ కుటుంబం నమ్ముతోంది. పెద్ద మొత్తంలో రుణాలు వస్తుండటంతో చేతివృత్తిదారులుగా ఎదుగుతూ సమాజంలో మంచి గౌరవాన్ని పొందుతున్నామని సువర్చల అభిప్రాయపడ్డారు.

మహిళాభ్యున్నతి దిశగా..



మహిళల అభ్యున్నతి, సాధికారత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వారిని ప్రోత్సహించేందుకు లక్ష్యాన్ని మించి రుణాలు అందజేస్తున్నాం. 2022–23 ఆర్థిక సంవత్సరంలో 150 శాతానికి పైగా రుణాలు అందజేశాం. మహిళలు వారి కాళ్లపై వారు నిలబడేలా చూడటమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం.

– హరిహరనాథ్, డీఆర్‌డీఏ పీడీ

జీవన భరోసా కల్పించింది జగనన్నే..

మేం తాడికొండ గ్రామం ప్రధాన వీధిలోనే రెండు దశాబ్దాల కిందట కిరణాషాపు పెట్టుకున్నాం. మాది ఉమ్మడి కుటుంబం డ్వాక్రా సంఘం ఏర్పాటైన తర్వాత గతంలో పెద్దగా రుణాలు వచ్చేవికావు. బయట నుంచే అప్పులు తెచ్చుకునేవారం. కానీ జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక మా గ్రూపునకు రూ.7.50లక్షల రుణ మాఫీ జరిగింది. గ్రూపుతో పాటు షాపులో భాగస్వామ్యమైన మా తోడికోడలు విశాలక్ష్మితో కలిసి బ్యాంకు లింకేజీ కింద రూ.3 లక్షల రుణం తీసుకున్నాం. ఇద్దరికీ ఆసరా కింద రెండుసార్లు జమకాగా, మూడోసారి అందుకోబోతున్నాం. అలాగే సున్నావడ్డీ కింద చెరో రూ.10వేలు వచ్చాయి. ఇవిగాక ఎన్నారేఎల్ రుణం రూ.24వేలు వచ్చాయి. వీటన్నింటినీ వ్యాపారంలో పెట్టి దాన్ని వృద్ధి చేస్తున్నాం. జగనన్న ప్రభుత్వం అందించే అన్ని పథకాలు చాలా బాగున్నాయి.

– కామేశ్వరి, సంక్షేమసంఘం గ్రూపు, తాడికొండ



మా జీవితాల్లో ఆర్థిక స్థిరత్వం..

నేడు స్వయం సహాయక సంఘ సభ్యురాలిని. నాతో పాటు మా అత్తయ్య వీరమ్మ ఇదే గ్రూపులో ఉన్నాం. జగనన్న ప్రభుత్వం వచ్చే నాటికి మా గ్రూపు రూ.6.50 లక్షలు బకాయి ఉంది. వాటన్నింటికీ మాఫీ చేస్తామంటూ ఇప్పటికీ రెండు దఫాలుగా వైఎస్సార్ ఆసరా ఇవ్వడంతో పాటు బ్యాంకు రుణాన్ని అందించారు. గ్రూపు తరపున ఇద్దరికి కలిపి రూ.4 లక్షలు తీసుకున్నాం. మరికొంత సొంత డబ్బులతో 13 నెలల కిందట గ్రామంలోని మెయిన్‌రోడ్డు పక్కన ఫర్నీచర్ షాపు ఏర్పాటు చేసుకున్నాం. వ్యాపారం కొద్దికొద్దిగా పెరుగుతూ ప్రస్తుతం ఆర్థికంగా స్థిరత్వం కనిపిస్తోంది.

– సుజాత, ముందడుగు గ్రూపు, తాడికొండ

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి



ఉద్యోగులనుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జేసీ రాజకుమారి

గుంటూరు వెస్ట్: ప్రభుత్వ ఉద్యోగులు తమ సర్వీసులకు సంబంధించి ఇచ్చిన అర్జీలను నిబంధనల మేరకు ఎటువంటి ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి సూచించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉద్యోగుల స్పందన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం వచ్చిన 7 అర్జీలను వారంలోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు ఉద్యోగుల నుంచి 75 ఫిర్యాదులు అందాయని అందులో 41 పరిష్కరించామన్నారు. 34 అర్జీలు పరిష్కరించాల్సి ఉందని చెప్పారు. వాటిని కూడా వీలైనంత త్వరగా పరిష్కరించాలని చెప్పారు. జేసీ జి.రాజకుమారి, డీఆర్‌ఓ చంద్రశేఖరరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వైద్య సేవలపై అవగాహన అవసరం..

డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఉచితంగానూ, నగదు రహితంగా అందిస్తున్న వైద్య సేవల గురించి తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఉచిత, నగదు రహిత వైద్య సేవలకు సంబంధించి ప్రత్యేక పుస్తకాన్ని కలెక్టర్, జేసీ జి.రాజకుమారి, డీఆర్‌ఓ చంద్రశేఖరావు, జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ జిల్లా కో–ఆర్డినేటర్ డాక్టర్ జయరామ కృష్ణ, జిల్లా అధికారులు విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ పుస్తకాలను సచివాలయాల్లోనూ, ఏఎన్ఎం, ఆరోగ్య మిత్రల వద్ద ఉంచాలన్నారు. గ్రామీణ ప్రజలకు కూడా అవగాహన కల్పించాలన్నారు.

చారిత్రాత్మక పథకానికి వేదిక

- ఇప్పటికే విజయవంతంగా ఫ్యామిలీ డాక్టర్ ట్రయల్ రన్
- ఈ నెల 6న లింగంగుంట్లలో ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం
- చురుగ్గా హెలిప్యాడ్ స్థలం, సభా ప్రాంగణం ఏర్పాట్లు
- పరిశీలించిన మంత్రి విడదల రజని, ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి



సభా ప్రాంగణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మంత్రి విడదల రజిని, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, కలెక్టర్ ఎల్.శివశంకర్, జేసీ శ్యాంప్రసాద్, ఎస్పీ రవిశంకర్ రెడ్డి

చిలకలూరిపేట: చారిత్రాత్మక ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానాన్ని చిలకలూరిపేట నుంచి ప్రారంభిస్తుండటం తమకు ఎంతో గర్వకారణమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామంలో ఈ నెల 6వ తేదీన అధికారికంగా ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో సీఎం పర్యటన ఏర్పాట్లను మంత్రి విడదల రజిని శనివారం పరిశీలించారు. మంత్రి వెంట వైఎస్సార్ సీపీ ప్రోగ్రామ్స్ కమిటీ కో–ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, మరో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, ఏపీఎంఎస్ ఐడీసీ ఎండీ మురళీధర్ రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈఓ హరీంద్రప్రసాద్ ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. ముందుగా మంత్రి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ముఖ్యమంత్రి సందర్శించనున్న వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను పరిశీలించారు. అనంతరం హెలిప్యాడ్ ప్రాంతం, సభా ప్రాంగణం, స్టాళ్లు ఏర్పాటు చేసే ప్రదేశాలను సందర్శించారు. విలేజ్ హెల్త్ క్లినిక్ సమీపంలోనే సభా ప్రాంగణాన్ని ఖరారు చేశారు. అనంతరం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై స్థానిక రైతు భరోసా కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి..

సమీక్ష సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివస్తారని, ఎవరికీ ఏ ఇబ్బంది తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలను గుర్తించాలని చెప్పారు. సభా ప్రాంగణాన్ని చదును చేయాలని సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ లాంటి ఒక గొప్ప కార్యక్రమం ప్రారంభోత్సవానికి చిలకలూరిపేట వేదిక కావడం తమ అదృష్టమని పేర్కొన్నారు. సీఎం రాక సందర్భంగా ఏర్పాటు చేయాల్సిన స్టాళ్లకు సంబంధించి ఐసీడీఎస్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా భోజన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా వాహన రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. చిలకలూరిపేట – నరసరావుపేట రహదారిలో కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో ఆ మార్గంలో వాహనాల రాకపోకలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, డీఎస్పీ విజయభాస్కర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఒంటిపూట బడులు

గుంటూరు ఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు సోమవారం నుంచి ఒక్కపూటే తరగతులు నిర్వహించాలని ఈమేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు విడుదల చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ శనివారం తెలిపారు. అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలల్లో ఒకటి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు తరగతులు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. రెండో శనివారాన్ని పనిదినంగా పరిగణించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టిన తరువాతే ఇళ్లకు పంపాలని హెచ్ఎంలకు సూచించారు. పదో తరగతి పరీక్ష కేంద్రాలుగా ఉన్న పాఠశాలలకు పరీక్షలు జరిగే ఆరు రోజులు పూర్తిగా సెలవుగా ప్రకటించినట్లు తెలిపారు.

టీడీపీ బంద్‌కు స్పందన శూన్యం



శనివారం ఉదయం మార్కెట్ సెంటర్‌లో తెరిచిన దుకాణాలు



మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన ర్యాలీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఉదయం నుంచే తెరుచుకున్న ఎక్కువ శాతం దుకాణాలు

తెనాలిఅర్బన్: మున్సిపల్ కౌన్సిల్‌లో జరిగిన ఘటనలకు నిరసనగా టీడీపీ నాయకులు శనివారం చేపట్టిన తెనాలి పట్టణ బంద్ విఫలమైంది. వ్యాపారులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను శనివారం ఉదయం నుంచే తెరిచారు. టీడీపీ నాయకులు కొందరు పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో తిరుగుతూ దుకాణాలు మూయించినప్పటికీ కొద్దిసేపటికే వ్యాపారులు వాటిని తెరిచారు. ఇదిలా ఉంటే వైఎస్సార్ సీపీ నాయకులు తమ కౌన్సిలర్‌పై జరిగిన దాడికి నిరసనగా చేపట్టిన ర్యాలీని కూడా పోలీసులు అడ్డుకున్నారు. శుక్రవారం జరిగిన తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో టీడీపీ నాయకులు పథకం ప్రకారం వైఎస్సార్ సీపీ కౌన్సిలర్‌లను రెచ్చగొట్టి పరస్పర దాడులు చేసుకున్న విషయం తెలిసిందే. ఘటనను ఒక సామాజిక వర్గానికి చెందిన కౌన్సిలర్‌పై జరిగిన దాడిగా టీడీపీ చిత్రీకరించి బంద్‌కు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం టీడీపీ నాయకులు కొందరు పట్టణంలో ర్యాలీగా వెళ్తూ కొన్ని దుకాణాలను మూయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ర్యాలీకి ఎటువంటి అనుమతులు లేవని వెంటనే దీనిని ఆపాలని కోరారు. దానికి వారు అంగీకరించకపోవటంతో కొత్తవంతెన వద్ద వారిని ఆపారు. వారు వైఎస్సార్ సీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు అక్కడే సుమారు రెండు గంటలపాటు ఆందోళన చేశారు. చేసేదిలేక పోలీసులు వారిలో కొందరిని ప్రత్యేక వాహనాలలో త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కొద్ది గంటల తర్వాత వారిని సొంత పూచీకత్తుపై వదిలివేయటంతో టీడీపీ నాయకులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇదిఇలా ఉంటే తమ కౌన్సిలర్‌పై జరిగిన దాడికి నిరసనగా వైఎస్సార్ సీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్యాలయం నుంచి నిరసన ర్యాలీని నిర్వహించారు. మార్కెట్ మీదుగా కొత్తవంతెన వద్దకు వచ్చారు. వంతెన కింద టీడీపీ నాయకులు ఉండటంతో పోలీసులు వీరిని అడ్డుకున్నారు. ర్యాలీకి ఎటువంటి అనుమతులు లేని కారణంగా వెంటనే ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరారు. దీంతో వైఎస్సార్ సీపీ నాయకులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈసందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్‌లో టీడీపీ కౌన్సిలర్‌లు తమ కౌన్సిలర్‌లను రెచ్చగొట్టి గొడవలు సృష్టించారని ఆరోపించారు. టీడీపీ నాయకులు కావాలని దానిని కులాలకు ఆపాదించి రాజకీయ లబ్ధిని పొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దీనిని గమనించిన వ్యాపారులు బంద్‌కు సహకరించకుండా తమ దుకాణాలు తెరిచి వ్యాపారాలు చేసుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఇలాంటి కుల రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. వైఎస్సార్ సీపీ కౌన్సిలర్‌లు తాడిబోయిన రామయ్య, దుబాయ్ బాబులు మాట్లాడుతూ ఇద్దరు కౌన్సిలర్‌ల మధ్య జరిగిన గొడవను కులాలకు ఆపాదించి కుల, మతాల మధ్య చిచ్చుపెట్టేందుకు టీడీపీ నాయకులు ప్రయత్నించటం సిగ్గుచేటన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■10th, ఇంటర్(1సం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇన్స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt:18008145999

■To Teach JEE, EMCET, Maths, NEET, Botany, Zoology for summer in Tenali coaching center. Cont ✆8019771566, 9989290297

COACHING

■KSR Coaching Centre Short Term for EAMCET, IIT-JEE(Mains) 8328097237

■15 సం॥ల అపార అనుభవం కలిగిన Scholars Institute నందు Eapcet, ECet, Polycet & Diploma, B.Tech Tutions చెప్పబడును. Govt హాస్పటల్ ప్రక్కన 9703883846

■15 సం॥ల అనుభవం కలిగిన అధ్యాపకులచే EAPCET శిక్షణ. ECET ఫలితాలలో స్టేట్ ఫస్ట్తో పాటు ఎన్నో ర్యాంకులు. హాస్టల్ వసతి కలదు. క్లాసులు ప్రారంభం. సంప్ర: GVR కోచింగ్ సెంటర్, 2/4, బ్రాడీపేట, గుంటూరు. ✆ 79819 73937

■షార్ట్టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2023. అత్యుత్తమ ఫాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. సంప్రదించండి: శ్రీ దివ్య ఇన్స్టిట్యూషన్స్, 2/3, అరండల్పేట, గుంటూరు 73865 51911, 73967 55801

REAL ESTATE

■గుంటూరు జిల్లాలో భ్రమరాంబపురం శంకర రెడ్డి, G.P.R, కనకదుర్గ మరియు జనచైతన్యలో సాయి విజయ్, ప్రగతి, అజయ్-1, అర్జున్-1, దివ్య, సాయిబాలాజీ, మయూరి-2, ఫ్లాట్స్ అ/కొ. నం: 9949558378. నాగండ్ల హనుమంతరావు

■గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి కల్పతరువు, లాం, చలపతి, సొసైటీ, అగతవరప్పాడు, రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తబైపాస్, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ఫ్లాట్స్ అ/కొ॥ 9482770739

■గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి, కల్పతరువు, శ్రీనగర్, భవానీనగర్, జనచైతన్య, భాష్యం, సొసైటీ, లాం, చలపతి, GPR, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, ప్రైవేట్ వెంచర్స్లో ఫ్లాట్స్ అ/కొ॥ 9553555773

■గుంటూరుగోరంట్ల,మధురానగర్ 1,అంజలి, కల్పతరువు,టీచర్స్కాలనీ,శ్రీనగర్,భవానీనగర్,లాం, చలపతి, రాజీవ్ టౌన్షిప్, GPR, అగతవరప్పాడు, జనచైతన్య ఫ్లాట్లు అ/కొ॥ 8639001165, 9849473838

■పల్నాడు ముఖద్వారమైన సత్తెనపల్లి పట్టణం నుండి హైదరాబాద్ వెళ్ళే హైవే ప్రక్కనే అతి తక్కువ ధరకే ఫ్లాట్స్ కలవు. గజం 5వేలు మాత్రమే. 9392132122

■గుంటూరు గోరంట్ల, లాం పరిసర ప్రాంతాలలోని ఇళ్ళు, స్థలములు అపార్టుమెంట్లు జనచైతన్య, GPP, ఉడా అప్రూవల్ ఫ్లాట్లు, మీ ఫ్లాట్లు తెలియకపోయిన అ/కొ. సంప్ర: 9441085439

■గుంటూరు సిటీ గుజ్జనగుండ్ల, విజ్ఞాన్ కాలేజ్, వలబూరు రోడ్డుకి దగ్గరలో ఉడా అప్రూవల్ 135, 270 గజాలు మున్సిపల్ నీరు, లోన్ వచ్చు స్థలాలు అమ్మకం. స్పాట్ రి॥ 9949930241

FOR SALE

■చీరాలలో ఆర్కేసిల్స్ కాంప్లెక్స్ నందు కల షాప్ నెం 39 గ్రౌండ్ఫ్లోర్ 15x10 (6,600/- అద్దెవచ్చేది) అమ్మకానికి కలదు. ఆసక్తి కలవారు సం॥ ✆ 93819 48119

FLAT FOR SALE

■వర్షిణి నివాస్ : ఇన్నర్రింగ్ రోడ్డు రైల్వేగేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్తో 2 BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 38.50 లకే అమ్మబడును. 98481 10643, 70936 09070

■రెడీ టు అక్యుపై : గుజ్జనగుండ్ల డి-మార్ట్ దగ్గర, వలబూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft),E/W ఫేసింగ్, ఫుల్ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్. అంజనీ మూర్తి ఆర్కేడ్. 9885043899

■గుంటూరు ఇన్నర్రింగ్రోడ్డులో 80అ॥రోడ్డు ఫేసింగ్ అపార్ట్మెంట్ 3BHK 1600Sft నార్త్ ఫేసింగ్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. ఫుల్ ఫినిష్ అద్దె 13,000/- 9885931852, 9494152019

■విజయవాడ & గుంటూరు గోరంట్ల, రెడ్డిపాలెం, లాం, మంగళగిరి, పెద్దకాకాని మొదలగు గ్రామాలలోని ఇళ్ళు స్థలములు పొలములు ఫ్లాట్లు & జనచైతన్య ఫ్లాట్లు అ/కొ. 6281494079

■తెనాలి, సాలిపేట టెలిఫోన్ exchange బ్రహ్మరోడ్డులో ఫ్లోర్కి ఒకటి చొప్పున ఇండిపెండెంట్ 3 BHK తూర్పు ఫేసింగ్ ఫ్లాట్స్ (1529 Sft) మరియు Swaraj థియేటర్ వెనుక జోగయ్య వీధిలో 2 ఈస్ట్ ఫేస్ ఫ్లోర్కి ఒకటి చొప్పున 3 BHK (1841) ఫ్లాట్స్ అమ్మకం ✆ 90525 55999, 92485 31132

■45 లక్షలకే తాడేపల్లి / AIMS దగ్గరలో 3 BHK, తూర్పు ఫేసింగ్ ఫ్లాట్, కబోర్డులతో గృహప్రవేశానికి సిద్ధం. తేజ రెసిడెన్సీ. No GST, 90% లోన్. ✆ 82977 01800

HOUSE FOR SALE

■100 గజాల ఉత్తరం ఫేసింగ్ ఫుల్ఫినిష్డ్ 2 BHK, G+1 కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు. సాయికృష్ణనగర్, 2వ లైను, IPD కాలనీ, గుంటూరు. 9110368407

OLD BUILDINGS

■పాతబిల్డింగ్లు, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగుల గొట్టబడును. పాతకలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. 9703290782, 9700442419

PLOT FOR SALE

■గుంటూరు సమీప వెంకటాయపాలెం మెయిన్ రోడ్డుకు అరకిలోమీటర్ దూరంలో అభినందన రోడ్ దగ్గరలో 504చ॥గ॥ స్థలం అమ్మబడును. 9052365959

■రేపల్లె పట్టణంలోని DSP ఆఫీస్ వున్న గురువురోడ్కి దగ్గరలో తూర్పు ఫేస్ గల 4సెంట్లు స్థలం అమ్మబడును. 9246164672

■గుంటూరు RTC బస్టాండ్ వద్ద అశ్విని ఆసుపత్రి ఎదురుగా రెండు ఫ్లాట్లు (340 చ॥గ॥& 250చ॥గ॥) మరియు నల్లపాడు గౌరైలమండి సమీపంలో రెండుప్లాట్లు (ఒక్కొక్కటి 186 చ॥గ॥) అమ్మకానికి కలవు ✆9849115045, 9493391954

■గుంటూరు 16వ డివిజన్లో 40 అ.తారు రోడ్స్తో డెవలప్ వెంచర్స్ నందు ప్లాట్స్ కలవు చ.గజం రూ.4,500/-, 8,500/-, 10,500/-, 13,500/- మాత్రమే. 83175 28192

TO-LET

■Show Room / Office / Banks. Ground Floor, East Facing, North East Corner Building. 4 Blocks, each 300Sft (Total 1200 Sft as single hall) can take single (or), double (or) total (Having Tiles, Ceiling, LED Lights, Fans, Toilets) Arundelpet, 13th Lane, 2nd Cross Road, Guntur. Contact:8464010865

■గుంటూరు శ్రీనగర్ 7/7లైనులో 8వ అడ్డరోడ్డు అయ్యప్పరెడ్డి నిలయం 1BHK గ్రౌండ్ఫ్లోర్ హౌస్ 24గం॥ మంచి నీళ్ల సౌకర్యం గలది. అద్దెకు ఇవ్వబడును. కేవలం హిందువులకు మాత్రమే ✆8848475774

TO-LET COMMERCIAL

■గుంటూరు RTC Bustand దగ్గర మణిపురం బ్రిడ్జి ప్రక్కన శ్రీ కృష్ణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఆవరణలో గల 10,000Sft బిల్డింగ్ ఆఫీసులకు హాస్పటల్స్కు అద్దెకు ఇవ్వబడును. 8409299999

■గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. ఇన్నర్ రింగ్ రోడ్, చిల్లీస్ సెంటర్, అమరావతి రోడ్, గుంటూరు. 900 Sft సంప్ర॥ 9849361793

■TOLET Commercial floor (first floor) North East 14/1 Arundelpet, Guntur. Contact: 7659991222

LEASE/ RENT

■తెనాలి-బుర్రిపాలెంరోడ్లో గుప్తాకాలేజీ వద్ద 1 ఎకరం విస్తీర్ణంలో నెలకొల్పబడిన మనో ప్రకాష్ మానసిక చికిత్సాలయం మొత్తంగా/విడివిడిగా అమ్మకం/అద్దెకు. 9440220551, 8500514024

■గుంటూరు లక్ష్మీపురం మెయిన్రోడ్డు (KFC రెస్టారెంటు పైన)లో BLN కాంప్లెక్స్ నందు 2వ అంతస్థులో షుమారు 4550 చ॥అ॥ల కమర్షియల్ స్పేస్ అద్దెకు కలదు. గవర్నమెంట్ ఆఫీసులకు, బ్యాంకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులకు మొ॥ వాటికి అనుకూలం. లిఫ్ట్+ పార్కింగ్ సౌకర్యం కలదు. 9966817085, 9391560531

SERVICES

హస్తసాముద్రికం

■హస్త సాముద్రికము(హ్యాండ్ రీడింగ్) ప్రశ్నావిశేషము-గృహవాస్తు నాకు సాధ్యమైనంతవరకు చెప్పగలను. అప్పికట్ల వెంకటేశ్వరరావు సిద్ధాంతి చినరావూరు పార్కు వద్ద, తెనాలి. 9441452404

BUSINESS OFFER

■బిట్ కాయిన్ ట్రేడింగ్ నేర్చుకోండి నెలనెలా మంచి ఆదాయం సంపాదించుకోండి లేదా పెట్టుబడి పెట్టండి నెలనెలా మంచి ఆదాయం పొందండి. 9885023789

■ఇంట్లో ఉంటూ పెట్టుబడి పెట్టుకొని కొవ్వొత్తులు, పేపర్ప్లేట్స్, ఫ్లోర్ తుడిచే మాప్స్, పెన్సిల్, తయారు చేసి మాకు ఇవ్వండి వీక్లీ పేమెంట్ Ph: 9491996566

GOLD FINANCE

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులోనిది విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్, 100% నిజాయితీగా. ✆ 90005 35519

MARRIAGE SERVICES

■కళ్యాణమస్తు రెడ్డి మ్యారేజెస్ ఒంగోలు హైదరాబాద్ S.W.E, Govt. Employes, Business Man, 1వ, 2వ వివాహ సంబంధములు కొరకు సంప్ర॥ ✆ 8423 456 189, 8500 786 789.

PEST CONTROL

■చెదపురుగులు, బొద్దింకల నివారణ. 5 సం॥ గ్యారంటీ ANISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. ఫోన్: 8978872824, 9848131213

TOURS & TRAVELS

■చార్ ధామ్ యాత్ర 12-6-23, 3tier ఏసీ రైలు, 16రో॥ టికెట్ ఒక్కింటికి 32వేలు, అమరనాథ్ యాత్ర 28-6-23, 16రో॥ టికెట్ ఒక్కింటికి 30వేలు. ST ట్రావెల్స్. 9885853240

WANTED

■గుంటూరు అరండల్పేట,నాజ్సెంటర్లోని ప్రముఖ మొబైల్షోరూమ్ నందుపనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్Male/Female కావలెను. మంచిజీతం. అనుభవంఉన్నవారికిప్రాధాన్యం ✆8790945555

■Wanted Lady High School Principal and primary principal and male A.O. for New school.Cont ✆9848796113, 8309680293

■పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, యడవల్లి గ్రామంలో గల చైతన్య సాయి పేపర్ మిల్లు మరియు గుంటూరులోని ఆఫీసు నందు పని చేయుటకు సిబ్బంది కావలెను. అకౌంటెంట్స్-2, B.Com, Tally, GST, IT లలో అనుభవం సూపర్వైజర్స్-2, ఏదైనా డిగ్రీ, ఎలక్ట్రీషియన్స్-2, ITI, అనుభవం సెక్యూరిటి గార్డ్స్ -2, కనీసం 10వ తరగతి అనుభవమునుబట్టి ఆకర్షణీయమైన జీతము వివరములకు: 9010525588

■బిజినెస్ మేనేజర్స్/ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, తెలుగు, ఇంగ్లీష్ బాషలపై నైపుణ్యం, 5 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం గలవారు. రెజ్యూమ్లను hoadvtjobs@gmail.comకు పంపగలరు.

■నర్సులు (ANM, GNM) రిసెప్షనిస్ట్ కావలెను. గుంటూరు కొత్తపేటలోని యశ్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో పని చేయుటకు నర్సులు, రిసెప్షనిస్ట్ కావలెను. సం: 9398281363, 9618955448

■మేనేజర్స్ (మేల్) జీతం : 15000-20000, డిగ్రీ పాస్ & ఏదైన మేనేజ్మెంట్ అనుభవం. వయస్సు: 30 సం॥ పైబారు. 2)కంప్యూటర్ ఆపరేటర్ (ఫీమేల్) జీతం: 12000,డిగ్రీపాస్ & కంప్యూటర్ నాలెడ్జి, వయస్సు : 30సం॥ పైబారు.3)హెల్పర్స్: (మేల్ అండ్ ఫీమేల్) జీతం:10000-12000, 10th క్లాస్ పాస్, వయస్సు: 26సం॥పైబారు. ఎలక్ట్రీషియన్ (మేల్)జీతం:15000, వయస్సు:30సం॥ పైబారు,అడ్రస్: దిన్నారిలోకం షోరూమ్, హోలీ వుడ్,బాలీవుడ్ థియేటర్ దగ్గర, లక్ష్మీపురం, గుంటూరు✆7893469484

■గుంటూరులోని హాస్పిటల్ నందు ఆయాలు మరియు ANM, GNM నర్సింగ్ స్టాఫ్ కావలెను. సంప్రదించండి. 9963287870

■గుంటూరులోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు నందు పనిచేయుటకు ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. అర్హత: B.Sc, MLT, DMLT. 9100819588, మెయిల్: redcrossguntur@yahoo.co.in

■వాచ్మెన్, ఆయా కావలెను. భర్త వాచ్మెన్గా భార్య ఆయాగా పని చేయుటకు భార్య భర్తలు కావలెను. భార్య భర్తలకు ఉచిత వసతి కలదు. సంప్ర॥ యశ్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, భగత్సింగ్ బొమ్మ సెంటర్, కొత్తపేట, గుంటూరు. 9398281363, 9618955448

■గుంటూరు ఆటోనగర్లోని పెట్రోలు బంకు నందు పనిచేయుటకు పంప్బాయ్స్ & గాల్స్ కావలెను. డే డ్యూటీ/నైట్ డ్యూటీ మంచి జీతం సంప్ర॥ 7799689889, 8074546302

■శ్రీ కాంతి హోమ్ కేర్ నందు నర్సులు, ఆయాలు, కేర్ టేకర్స్, కావలెను. (హైదరాబాద్, విజయవాడ, తెనాలి, రేపల్లె) 79951 23705, 78931 45549, 96184 85329

■Wanted Trained Experienced Lady Teachers for Primary classes tutors, Music Teachers for Summer Camp Shinykids, Vidyanagar, 1st Lane, Guntur. 87904 45999

■కంప్యూటర్ అనుభవం ఉన్న లేడీ రిసెప్షనిస్ట్, అన్ని తరగతుల వారికి లేడీ ఇంగ్లీష్ టీచర్స్ కావలెను. S & S ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోకెన్ ఇంగ్లీష్, 4/13 బ్రాడీపేట, గుంటూరు. 99823 93959

■లక్ష్మీపురం మెయిన్రోడ్, పాత చైతన్య కాలేజీ ఎదురు, సంప్రదాయ పిండివంటల స్వీట్షాప్ నందు పిండివంటలు చేయుటకు అనుభవం గలవారు కావలెను. సేల్స్గర్ల్స్ కావలెను. 98665 15695

■గుంటూరు సిటీలోని మా అపార్ట్మెంట్ కాంప్లెక్స్లో 24గం॥ ఉంటూ క్లీనింగ్ పనులు చేయుటకు చెడు అలవాట్లు లేని వాచ్మెన్ కావలెను. జీ:7K-10K✆8919422369

■Wanted Female D-Pharmacist or B-Pharmacist, 8H-Shift, Hospital experience lady computer operator, House keeping female workers?8489999939, 9848992600

■ప్రముఖ సెక్యూరిటీ సంస్థ గుంటూరు లోకల్ సిటీ నందు బ్యాంకులకు సెక్యూరిటీ గార్డ్స్, ఫుల్టైం డ్యూటీ 12గం॥ డ్యూటీ 10వేలు. 10th Pass/Fail Age: 45-50. 8564079999

■Neida Junior College Wanted Lady Tele callers, Computer Operators & PRO's. Cont: 9440019049, 9948592901

■Wanted 2 seperate lady home tutors CBSE syllabus for 2 girls 6th & 8th grades, Hindi, Telugu, maths, Science. Experienced & English fluent ✆9848134340

■తెనాలి రైల్వేస్టేషన్ రోడ్డులో పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్, పెట్రోలు బంకులో వర్కర్స్ స్త్రీ/పు॥ కావలెను. 9705188991, 7680856774

■Wanted Staff to teach statistics, English, economics, physics for degree College at mangalagiri. send resumes: vjpdlb262@gmail.com, Ph: 8523874111, interview: Monday

■గుంటూరు కొత్తపేటలోని ఎలైట్ సెంటర్ ఆఫీసు నందు పనిచేయుటకు అవకాశం కలదు. అర్హత: 10th/ఇంటర్, వయస్సు 30సం॥లు లోపు. 9014850943

■Wanted Qualified Experienced Full Time Teachers for Classes KG to 2nd Mother Teachers, 3rd to 10th all Subject Teachers & Co Scholastic Teachers for CBSE School Near by Mangalagiri. 8367685698 / 08645-275245, mail: office1.vvnutk@gmail.com

■ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ ఉత్పత్తులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు జీతం పొందండి. వివరాలకు: 9063132743

■బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు P/T, F/T వర్కర్స్ కావలెను. రూం+ భోజన సౌకర్యం కలదు. సంప్ర॥ 9573271161, 8143198968

■అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి మంచి ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ చేయండి. 7780899503

■Job Openings in no:1 Company in Guntur, Need Sales Executives for Bajaj Finance, S: 12000/-+ Attractive Incentives. Cont 8500841496, 9121267695, 8332993396

■ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్టైం పోస్ట్ కవర్లపై అడ్రస్లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్లెట్ కొరకు 9059509586

■వేమా హెల్త్ కేర్ క్లినిక్ నరసరావుపేటలో పని చేయుటకు లేడీ ఫిజియోథెరపిస్ట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సం॥ 9849415803

■గుంటూరు ఆటోనగర్లోని పెట్రోలు బంకు నందు పనిచేయుటకు పంప్బాయ్స్ & గాల్స్ కావలెను. డే డ్యూటీ/నైట్ డ్యూటీ మంచి జీతం సంప్ర॥ 7799689889, 8074546302

■ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ వారికి మచిలీపట్నం, ఒంగోలు, గుంటూరులో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్గా కావలెను. Qualification Any Degree. DRA సర్టిఫికెట్ & మైక్రోఫైనాన్స్ రంగంలో అనుభవం గల వారికి ప్రాధాన్యత. లలితా ఫైనాన్స్ లింక్స్ #27-18-15 పాత IOB ఎదురుగా, నవరంగ్ థియేటర్ దగ్గర, గవర్నర్ పేట, విజయవాడ. ✆ 99510 01348

■గుంటూరులో నూతనంగా ప్రారంభించిన సెక్యూరిటీ ఏజెన్సీలోపనిచేయుటకు ఫీల్డ్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్, గార్డ్స్ కా॥ అనుభవం తప్పనిసరి. Q: డిగ్రీ (F.O), 10th పాస్ (గార్డ్స్) ✆ 90302 68248.

■మ్యాన్ పవర్ & సెక్యూరిటీ ఫీల్డ్లలో అనుభవం ఉన్న ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. (ప్రాఫిట్లో షేర్ ఇవ్వబడును). Mega Group Man Power & Security (AP & TS). Contact : 70326 10569, 70931 25169.

■Wanted Teachers (CBSE), NEET & JEE Faculty, Sal: 12-15 Lakhs, Exp. Candidates, Send C.V. info@dheeranchinnamalaischool.ac.in, Dheeran Chinnamalai School & Academy, Krishnagiri (Dist),Tamilnadu, 9442882228.

■MEDCARE మెడికల్ అవుట్ లెట్స్కి B.Pharmacy, M.Pharmacy, D.Pharmacy సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ & రెన్యూవల్ అయిన అభ్యర్థులు (M/F) మరియు మెడికల్ షాప్లలో పనిచేసిన అనుభవం ఉన్న సిబ్బంది కావలెను. ✆ 93468 38252

■ప్రముఖ సంస్థలో పని చేయుటకు Male సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ప్రదేశం: కంకిపాడు (విజయవాడ), 12 గం॥ డ్యూటీ, మంచి జీతం + భోజనం + వసతి కలదు. Qual: 10th P/F ✆ 94925 68685

■మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573833520, 9059833520

■Wanted Marketing Executives For Realestate Ltd Company Work in Hyderabad only 5 hours with accommodation 12000/- Salary. Contact: 7675869451

■ఎలక్ట్రీషియన్స్ వెంటనే కావలెను. (1) 11KV / 433V సబ్స్టేషన్ నిర్వహణ (2) DOL మరియు STAR-DELTA స్టార్టర్ల మరమ్మత్తు/ట్రబుల్ షూటింగ్, (3) షిఫ్ట్ నిర్వహణ పని ఏదైనా ప్రాసెసింగ్ పరిశ్రమ నుండి 4-6 సంవత్సరాల జీవిత అనుభవం అవసరం, 0-1 సంవత్సరాల అనుభవం కూడా జూనియర్ ఎలక్ట్రీషియన్గా పరిగణించబడుతుంది. @ మిడ్వెస్ట్ గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్, చీమకుర్తి. సంప్ర: ఫోన్ 7396689445, 8374587378

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలను చదివి, వివిధ అంశాలను పరిశీలించిన పిదప ప్రత్యుత్తరమివ్వగలరని మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు విషయాన్ని గమనించగలరు.

రాజ్య పరిపాలనకు రాముడే స్ఫూర్తి

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ కృష్ణమోహన్, ఏడీజే రామగోపాల్, రచయిత శేషచంద్ర మౌళీశ్వరరావు, ఘంటా రామారావు

గుంటూరు లీగల్: రాజ్య పరిపాలనకు స్ఫూర్తి ప్రదాతగా శ్రీరామచంద్రుడును సమాజంలో ప్రస్తావిస్తున్నారని, త్రేతాయుగం నుంచి కలియుగం వరకు శ్రీరామ పరిపాలన విషయాలను ప్రపంచ దేశాల్లో ఇప్పటికీ ప్రస్తావించడం భారతదేశ గొప్పతనమని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పుడి కృష్ణమోహన్ తెలిపారు. హిందూ ఫార్మసీ కళాశాలలోని స్వామి వివేకానంద హాల్లో సీనియర్ న్యాయవాది కోటంరాజు శేషచంద్రమౌళీశ్వరరావు రచించిన శ్రీమదాంధ్రరామ శతకావిష్కరణ శనివారం నిర్వహించారు. సమావేశానికి గబ్బిట శివ రామకృష్ణ ప్రసాద్ అధ్యక్షత వహించారు. జస్టిస్ కృష్ణమోహన్ మాట్లాడుతూ రామ పరిపాలనను నేటి పాలకులు అవలంబించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. శ్రీమదాంధ్ర రామశతకాన్ని సామాన్యులకు అర్థమయ్యేలా రచించడం అభినందనీయమన్నారు. సభలో ఏపీ మానవ హక్కుల సంఘం విశ్రాంత యాక్టింగ్ చైర్మన్ కె.పెద పేరిరెడ్డి, గుంటూరు నాలుగో అదనపు జిల్లా జడ్జి జి.రామగోపాల్, ఏపీ బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు, అంగలకుదురులోని 'ఆంధ్రవాల్మీకి' శ్రీవాసుదాస స్వామి పీఠం అధ్యక్షుడు పులిచి సీతారామశర్మ(పట్టాభి), విశ్రాంత హిందీ అధ్యాపకుడు, ఈ కార్యక్రమ ప్రయోక్త పరమాత్ముని దత్త ప్రసాద్, విశ్రాంత హిందీ కళాశాల ప్రిన్సిపాల్ డీఎస్ దీక్షిత్ పుస్తకాన్ని సమీక్షించారు. తొలుత జస్టిస్ కృష్ణమోహన్, ఆయన భార్య వసంతలక్ష్మిని ఘనంగా సన్మానించారు.

కార్యక్రమ అనంతరం శతక కర్త కోటంరాజు శేషచంద్రమౌళీశ్వరరావు దంపతులకు ఘన సన్మానించారు.

కోటంరాజు హరి శంకర్, కోటంరాజు శివ, అబ్బరాజు గీతా మాధవి, భట్రాజు కిషోర్, కేసానుపల్లి శ్రీరామ్, కొండూరి నందకిశోర్, మన్నవ రాధాకృష్ణ, బార్ కౌన్సిల్ సభ్యుడు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, జూపూడి రంగరాజు, కె.కుటుంబరావు, ఎస్వీఎస్. లక్ష్మీనారాయణ, రామకృష్ణ పరమహంస, శిరిపురపు శ్రీధర్, వడ్లమూడి రాజా పాల్గొన్నారు.

ఆదమరిస్తే... సెల్ఫోన్ కాజేస్తాడు!

- రైళ్లలో సెల్ఫోన్ల చోరీకి పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్
- రూ.1.23 లక్షల విలువ చేసే సెల్ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జీఆర్పీ సీఐ



వివరాలు వెల్లడిస్తున్న సీఐ గంగా వెంకటేశ్వర్లు

లక్ష్మీపురం: రైళ్లలో సెల్ఫోన్లు చోరీ చేసే దొంగను రైల్వే పోలీసులు శనివారం అరెస్టు చేశారు. రైల్వే జీఆర్పీ సీఐ గంగా వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. గుంటూరు రైల్వే స్టేషన్లోని శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని యువకుడు అనుమానాస్పదంగా పోలీసులను చూసి పరారయ్యే క్రమంలో ఆ యువకుడిని అదుపులో తీసుకున్నారు. విచారించగా రైళ్ళలో సెల్ఫోన్లు చేసే వ్యక్తిగా గుర్తించి అతని వద్ద ఉన్న రూ.1.23 లక్షల విలువ చేసే సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు వడిళ్ళ శ్రీను ప్రకాశం జిల్లా పామూరు మండలం, చెరువుపల్లి గ్రామానికి చెందిన వాడన్నారు. ఈ క్రమంలో ఆ యువకుడిని పోలీసులు అదుపులో తీసుకుని స్టేషన్కు తరలించారు. అతనివద్ద గల బ్యాగ్ని తనిఖీ చెయ్యగా ఆరుసెల్ఫోన్లు ఉండటం గమనించి స్వాధీనం చేసుకున్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి రైళ్లలో సెల్ఫోన్లు చోరీ చేస్తున్నానని, గుంటూరులోని మెము ప్యాసింజర్, జన్మభూమి ఎక్స్ప్రెస్, ధర్మవరం ఎక్స్ప్రెస్లలో సెల్ఫోన్లను చోరీ చేసిన వాటిని విక్రయించేందుకు వచ్చినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. గుంటూరు రైల్వే పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన పలు కేసులలో చోరీ సొత్తుగా గుర్తించి వాటిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్కు శనివారం తరలించారు. నిందితుడిని అదుపులో తీసుకున్న హెడ్ కానిస్టేబుల్ స్వరూప్ కుమార్ రెడ్డి, కానిస్టేబుల్ నాజర్ వలి, సుభానీలను ఆయన అభినందించారు.

నేడు కమ్మ బాలుర హాస్టల్ శతాబ్ది ఉత్సవాలు



ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్న కృష్ణప్రసాద్, నాగసుశీల, బంగారు బాబు

గుంటూరు ఎడ్యుకేషన్: అరండల్పేటలోని కమ్మ బాలుర హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను ఆదివారం ప్రారంభిస్తున్నట్లు సంస్థ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. కమ్మ హాస్టల్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శతాబ్ది ఉత్సవాల ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. గుంటూరు నగరానికి వివిధ గ్రామాల నుంచి ఉన్నత చదువుల కోసం వచ్చే విద్యార్థులకు బస, విద్యను సులభతరం చేసేందుకు 1923లో అరండల్పేట 4వ లైనులో శాఖమూరి లక్ష్మీదేవమ్మ, చిరుమామిళ్ల లక్ష్మీ నారాయణ ప్రసాద్, జంపాల సాంబయ్య, జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి, పాటిబండ్ల సీతారామయ్య, డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య వంటి దాతల సహకారంతో హాస్టలు స్థాపించారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి చదువుకునే విద్యార్థులకు భోజన, వసతి కల్పించేందుకు గాను హాస్టలు నిర్వహణకు దాతలు విరాళాలను ఇస్తూ, వందేళ్లుగా నిర్విరామంగా కొనసాగడంలో కృషి చేశారని వివరించారు. హాస్టల్లో చదువుకున్న విద్యార్థుల్లో ఎంతో మంది వివిధ రంగాల్లో ఉన్నతస్థాయికి ఎదిగారని, విద్యార్థుల కోసం కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీని దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం ప్రారంభిస్తున్న శతాబ్ది ఉత్సవాలను వచ్చే ఏడాది మార్చి 31 వరకు నిర్వహిస్తామని, ఇందులో భాగంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు నిర్ణయించామని చెప్పారు. ఆదివారం జరిగే శతాబ్ది ఉత్సవాల ప్రారంభానికి ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యుడు వై.సుజనాచౌదరి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. హాస్టల్లో చదువుకున్న పూర్వ విద్యార్థి ప్రముఖులు హాజరు కావాలని కోరారు. సమావేశంలో హాస్టల్ కార్యదర్శి ఎం. బంగారుబాబు, సంయుక్త కార్యదర్శి కె.రామారావు, కోశాధికారి బి. శ్రీనివాసరావు, జేకేసీ కళాశాల అధ్యాపకురాలు పి. నాగసుశీల పాల్గొన్నారు.

జీబీఏ నూతన కార్యవర్గం ఇదే..



అభ్యర్థుల సమక్షంలో కౌంటింగ్ నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులు

గుంటూరు లీగల్: 2023-2024 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఏర్పాటుకు సంబంధించిన గుంటూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం జరిగాయి. ఓటు హక్కు కలిగిన న్యాయవాదులు 1965 మంది ఉండగా, 1599 వినియోగించుకున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పోలింగ్ జరిగింది. అనంతరం ఓట్ల లెక్కింపును ప్రారంభించారు. ఓట్ల లెక్కింపులో తొలుత కొంత గందరగోళం ఏర్పడింది. దీంతో ఓట్ల లెక్కింపును శనివారం చేద్దామని ఎన్నికల అధికారులు ప్రతిపాదించగా, దీనికి పోటీలో ఉన్న అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మళ్లీ కౌటింగ్ రాత్రి 10 గంటల తరువాత ప్రారంభించారు. శనివారం తెల్లవారుజాము వరకు కౌటింగ్, రీకౌటింగ్లు జరుగుతూనే ఉన్నాయి.

విజేతలు వీరే..

జీబీఏ ఎన్నికల్లో విజేతల వివరాలను ఎన్నికల అధికారి దావులూరి శామ్యూల్ జాన్ శనివారం సాయంత్రం ప్రకటించారు. ప్రెసిడెంట్గా కె.వి.కె.సురేష్, వైస్ ప్రెసిడెంట్గా దాసరి ఉమామహేశ్వరరావు, జనరల్ సెక్రటరీగా నాగ వంశీకృష్ణ, ట్రెజరర్గా విజయ రాజ కుమార్, లైబ్రరీ సెక్రటరీగా గేరా శ్యాం రత్నరాజ్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీగా గాలి అశోక్ ఆనంద్, లేడి ఎగ్జిక్యూటివ్గా పర్చూరి కుమారి (నంద), సీనియర్ ఎగ్జిక్యూటివ్లుగా ఎం.ఆదిలక్ష్మి, జి.అనూరాధ, జి.విజయకుమార్, పి.బాబూరావు, జూనియర్ ఎగ్జిక్యూటివ్లుగా రాజేష్ లింగం పూదోట, శ్రీనివాసరావు రాయపూడి (గుండు శ్రీను), జి.లక్ష్మి ఎన్నికయ్యారు. అధికారిక నియామక పత్రాలు సోమవారం నుంచి జీబీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని ఎన్నికల అధికారులు ప్రకటించారు.

సీఆర్డీఏలో పేదలందరికీ ఇళ్లు: కలెక్టర్

గుంటూరు వెస్ట్: సీఆర్డీఏ పరిధిలో అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని, అయితే పట్టాదారుల జాబితాను రూపొందించేటప్పుడు తప్పులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పెదకాకాని, తుళ్లూరు మండలాలు, మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పేదలందరికీ ఇంటి పట్టాలను సీఆర్డీఏ పరిధిలోనే ఇస్తామన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే లే అవుట్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. 2020లోనే లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. మరోసారి లబ్ధిదారులను వెరిఫై చేయాలని సూచించారు.

దరఖాస్తుకు గడువు పెంపు

నెహ్రూ నగర్: జాతీయ యువ స్వచ్ఛంద సేవకులుగా పనిచేసేందుకు దరఖాస్తుకు మంగళవారం వరకు గడువు పొడిగించినట్లు గుంటూరు జిల్లా నెహ్రూ యువ కేంద్ర అధికారి కిరణ్మయి దేవిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ, నెహ్రూ యువకేంద్ర, గుంటూరు వారి ద్వారా గుంటూరు జిల్లాలో ఫిరంగిపురం, నల్లపాడు. ప్రత్తిపాడు, ఈమని, తాడికొండ, పొన్నూరు, మంగళగిరి, బాపట్ల జిల్లాలో రేపల్లె, అమర్తలూరు, తెనాలి, బాపట్ల, పల్లపట్ల, కొరిశపాడు, సంతమగులూరు, పర్చూరు, వేటపాలెం, పల్నాడు జిల్లాలో నర్సరావుపేట, మాచెర్ల, పిడుగురాళ్ల, 75 తాళ్లూరు, రాజుపాలెం, గురజాల, ఈపూరు, వినుకొండ, నాదెండ్ల, బ్లాకులలో యువజన, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో సేవాభావంతో పనిచేసేందుకు ఆసక్తి గల యువతీ యువకులు జాతీయ యువ స్వచ్ఛంద సేవకులుగా పనిచేయుటకు దరఖాస్తు ఆఖరి తేదీ 4వరకు పొడిగించడమైనదని, అభ్యర్థులు 1వతేదీ ఏప్రిల్ 2023 తేదీ నాటికి 18-29 సంవత్సరముల లోపు వయసు కలిగి, కనీసం పదవ తరగతి విద్యార్హత కలిగిన వారు అర్హులు అని అన్నారు. అభ్యర్థులు ఆన్లైన్ పద్ధతిన www. nykr.nic.in వెబ్ సైట్ ద్వారా గానీ వ్యక్తిగతంగా కానీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ, అభ్యర్థుల ఎంపిక నెహ్రూ యువకేంద్ర సంఘటన్ ముఖ్యకార్యాలయ నియమావళికి లోబడి నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు జిల్లా యువఅధికారి నెహ్రూ యువకేంద్ర, గుంటూరు కార్యాలయం, గాంధీపార్కు క్యాంపస్, రాజాగారితోట, గుంటూరు లేదా dyc.funtur@fmai.come&mail ద్వారా కాని, 0863-2220398, 9177753393, 9490908517ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చన్నారు

వ్యక్తిపై కేసు కొట్టివేత

చీరాలరూరల్: నీళ్ల మోటర్లను దొంగిలించాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ ముద్దాయికి కోర్టు విముక్తి కల్పించింది. ఈ ఘటన శుక్రవారం చీరాల కోర్టులో చోటుచేసుకుంది. చినగంజాం, వేటపాలెం పోలీసులు పొలాల్లో రైతులు ఉపయోగించే 30 నీళ్ల మోటర్లు దొంగతనానికి గురయ్యాయి. వాటన్నింటిని టంగుటూరుకు చెందిన కొక్కి ఏడుకొండలురెడ్డి దొంగిలించాడని ఆరోపిస్తూ అతనిపై ఏడు దొంగతనం కేసులు నమోదు చేసి చార్జిషీట్ను కోర్టులో దాఖలు చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ముద్దాయి ఏడుకొండలురెడ్డి తనకు ఫీజులు చెల్లించి న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేదని తనకు ఉచిత న్యాయ సహాయం అందించాలని కోర్టును అభ్యర్థించాడు. న్యాయమూర్తి షేక్ నిషాద్ నాజ్ స్పందించి వెంటనే ఆసోది వెంకటసుబ్బారెడ్డి, కొప్పుల వాసుబాబులను ఉచిత న్యాయ సహాయ న్యాయవాదులుగా నియమించారు. కేసును న్యాయవాదులు ఎంతో చాకచక్యంగా వాదించారు.

మాచర్ల పురపాలక సంఘం

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండర్ నోటీసు

ఆర్.ఓ.సి.నెం.250/2019/ఇ1 తేది.28-03-2023

మాచర్ల పురపాలక సంఘం ఈ దిగువ తెలిపిన పనులు చేపట్టుటకుగాను ఇ-క్రింద తెలిపిన తేదీల యందు ఇ-ప్రొక్యూరుమెంట్ ద్వారా టెండరు కోరబడుతుంది.

1	జనరల్ ఫండ్	4పనులు	1వ కాల్	అంచనావ్యయం	రూ.18,29,844.00

టెండరు షెడ్యూల్ డాక్యుమెంట్లు లభించు తేదీలు ది.28.03.2023 సాయంత్రం 04.30 గం॥ల నుండి ది.11.04.2023 సాయంత్రం 04.30 గం॥ల వరకు మరియు టెండరు స్వీకరణకు ఆఖరు తేది ది.11.04.2023 సాయంత్రం 05.00 గం॥ల వరకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూరుమెంట్ https://tender.apeprocurement.gov.in/ వెబ్సైట్ నందు చూడగలరు.

గమనిక: టెండరు ఆమోదించుటకు/ తిరస్కరించుటకు/కమీషనర్/ మున్సిపల్ కౌన్సిల్ వారికి పూర్తి అధికారము కలదు. మొబైల్ నెం. 9849906598

సం/- కమీషనరు, మాచర్ల పురపాలక సంఘము